# వడగాల్పులు పై కలెక్టర్ సమీక్ష.

.....హీట్ వేవ్స్ - విపత్తు నిర్వహణపై హోమ్ మంత్రి సమీక్ష.

**పుట్టపర్తి మార్చి 10 సీమ వార్త.**



రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మరియు హీట్ వేవ్స్ (వడగాల్పుల) నేపథ్యంలో, గౌరవ హోమ్ మంత్రి గారు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా విపత్తు నిర్వహణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.వడగాల్పుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా విస్తృత ప్రచారం కల్పించాలని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయాలని మంత్రి సూచించారు.హీట్ వేవ్ సంబంధిత సమాచారం, అత్యవసర సహాయం అందించడానికి ప్రతి జిల్లాలో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్‌లను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, తమకు కేటాయించిన విధులను నిర్లక్ష్యం చేయకుండా సక్రమంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు.వేసవి దృష్ట్యా ఎక్కడా త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వేగవంతం చేయాలని అధికారులను కోరారు.


# సీమ వార్త
తెలుగు దినపత్రిక

**అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా**

పేజీలు : 4 బుధవారం 11 మార్చి 2026


.....మహిళల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు.

.....అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇండియన్ డిజైన్ గార్మెంట్స్‌లో వేడుకలు.

......గార్మెంట్స్ లో పనిచేస్తున్న 1600 మంది మహిళలకు గిఫ్ట్ బాక్స్ లో అందజేసిన మంత్రి సవిత

# ఎన్నికల హామీలు... వన్ బై వన్ మీ గుమ్మం వద్దకే!





**గోరంట్ల, మార్చి 10: సీమ వార్త**

మహిళల సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సవిత పేర్కొన్నారు. గోరంట్ల మండల కేంద్రంలోని ఇండియన్ డిజైన్ గార్మెంట్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గార్మెంట్స్‌లో పనిచేస్తున్న మహిళలతో కలిసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం సంస్థ యాజమాన్యంతో కలిసి గార్మెంట్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో మాట్లాడిన మంత్రి సవిత, మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని ఆమె పేర్కొన్నారు. దీపం పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1.08 కోట్ల కుటుంబాలకు ఉచిత గ్యాస్ - మిగతా3లో





# చీ..చీ..సిగ్గు..సిగ్గు..!

## దేవుడి సన్నిధిలో ఆధిపత్యంకోసం నేతలు

## రథోత్సవంలో బయటపడిన కలగూరగంప (కూటమి) విభేదాలు

## విష్ణువర్ధన్ రెడ్డి హౌస్ అరెస్టుతో ఉద్రిక్తత

## ఎమ్మెల్యే కందికుంటపై తీవ్ర విమర్శలు

**కదిరి, మార్చి 10 ( సీమవార్త)**



శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో పవిత్రమైన, మహిమాన్వితుడైన దేవదేవుడు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో కూడా రాజకీయం చోటుచేసుకుంది.కలగూరగంప ( కూటమి ) నేతలు ఆధిపత్యం కోసం, ఉనికి కోసం దేవుడి కార్యక్రమానికి రాజకీయ రంగు పులమడం పట్ల భక్తులు ఆక్షేపణ వ్యక్తం చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం జరిగిన బ్రహ్మ రథోత్సవం భక్తి ఉత్సాహాల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది.దేవదేవుడు రథంపై శ్రీదేవి, భూదేవి సమేతుడై తరలిరాగా , భక్తులు జయజయ ధ్వనులు చేయగా తిరువీధులలో శ్రీ నరసింహస్వామి వైభవంగా రథంపై ఊరేగడాన్ని తిలకించేందుకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు.ఇలాంటి తరుణంలో ఈ భక్తి తో సాగిపోవాల్సిన - మిగతా3లో

# గుర్తుండి పోయేలా... గుత్తి ఉత్సవాలు..!!

....ఈనెల 14, 15వ తేదీలలో గుత్తి కోట ఉత్సవాల నిర్వహణ

.... పెద్ద ఎత్తున ఉత్సవాలను నిర్వహించాలి

ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

....జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

**అనంతపురం, మార్చి 10 :సీమ వార్త**



ఈనెల 14, 15వ తేదీలలో గుత్తి కోట ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, ఉత్సవాలను పెద్దఎత్తున జయప్రదంగా నిర్వహించాలని, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గుత్తి కోట ఉత్సవాలు - 2026పై సమన్వయ సమావేశాన్ని సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14, 15వ తేదీలైన శనివారం, ఆదివారంలలో గుత్తి కోట ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని, గుత్తిలోని ఫుట్బాల్ గ్రౌండ్లో రెండు రోజులు పాటు భారీ ఎత్తున ఉత్సవాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సహకారం, సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. గుత్తి కోట ఉత్సవాల నిర్వహణ కోసం ఇన్ఫ్రాస్ట్రక్చర్ కమిటీ, ప్రోటోకాల్, రిసెప్షన్ అండ్ అకామిడేషన్ కమిటీ, పబ్లిసిటీ కమిటీ, స్టేజ్ కమిటీ, కల్చరల్ ప్రోగ్రామ్స్ కమిటీ, ఎగ్జిబిషన్ స్టాల్స్ కమిటీ, ఈవెంట్స్ కమిటీ, ఫోర్ట్ కమిటీ, ఫుడ్ - మిగతా3లో

# 56,342 పోస్టుల నియామకంలో 15% అంతర్గత రిజర్వేషన్ అమలుకై మాదిగల ఆందోళన

రాష్ట్రంలో గ్రూప్ ఏ, బి, సి కేటగిరిలుగా ఖాళీగా ఉన్న 56,342 పోస్టుల భర్తీలో షెడ్యూల్డ్ కులాలకు 15% అంతర్గత రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బళ్లారి జిల్లా మాదిగ అంతర్గత రిజర్వేషన్ అమలు పోరాట కమిటీ నగరంలో నిరసన ప్రదర్శన నిర్వహించింది. నగరంలోని నారాయణరావు పార్క్ నుండి ప్రారంభమైన కార్యకర్తల నిరసన ప్రదర్శన రాయల్ సర్కిల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా, నిరసనకారులు కొంతసేపు ధర్నా చేసి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వారు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అధికారుల ద్వారా ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు వినతిపత్రం సమర్పించారు. షెడ్యూల్డ్ కులాలకు అంతర్గత రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చట్టాన్ని రూపొందించడం చారిత్రాత్మక న్యాయం అని వినతి పత్రంలో పేర్కొన్నారు. అయితే, అంతర్గత రిజర్వేషన్లకు సంబంధించిన మునుపటి ఉత్తర్వులను వర్తింపజేయకుండా నియామక ప్రక్రియను నిర్వహించాలని 2026 ఫిబ్రవరి 27న జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు ఆ సమాజానికి తీవ్ర అన్యాయం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 56,342 పోస్టుల భర్తీకి 15 శాతం అంతర్గత రిజర్వేషన్లను స్పష్టంగా వర్తింపజేయడం ద్వారా మాత్రమే చేయాలి. జస్టిస్ నాగమోహన్ దాస్ నివేదిక ఆధారంగా, షెడ్యూల్డ్ కులాలను గ్రూప్ ఏ బి సి లుగా వర్గీకరించి, సవరించిన రోస్టర్ వ్యవస్థను అమలు చేయాలి. అదే సమయంలో, రాష్ట్రంలో అమలులో ఉన్న 56 శాతం



రిజర్వేషన్ వ్యవస్థను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చడానికి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం కోర్టు ముందు బలమైన చట్టపరమైన వాదనను సమర్పించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నిరసన చేపడతామని నిరసన కమిటీ హెచ్చరించింది.

# అనేక సవాళ్లను ఎదుర్కొనే సహనం, శక్తి మహిళలకు ఉంది







**బళ్లారి, మార్చి 10 సీమ వార్త:** వంటగదికే పరిమితమైన మహిళ నేడు అన్ని రంగాలలో తన సామర్థ్యాన్ని నిరూపించుకుంది, సాధనలో ముందుంది. మహిళలు ఆత్మవిశ్వాసం, ధైర్యం మరియు ఓర్పుతో ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని మోకా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి. భారతి అభిప్రాయపడ్డారు. తాలూకాలోని మోకా ప్రభుత్వ ఫస్ట్ గ్రేడ్ కళాశాలలో ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ మరియు మహిళా సాధికారత సెల్ నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నేడు మహిళలకు అనేక సవాళ్లు ఉన్నాయి. వాటన్నింటినీ ఎదుర్కోవడానికి మహిళలకు కూడా శక్తి ఉంది. మహిళలు తాము చేసే పనిలో గొప్పది లేదా చిన్నది అని పరిగణించకుండా భాగస్వామ్యం ద్వారా బలమైన సమాజాన్ని నిర్మించాలని ఆమె వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన మోకాకు చెందిన ఘన మరియు ద్రవ వ్యర్థ వాహన మహిళాడ్రైవర్ కె.ఎ. కవిత మాట్లాడుతూ, నేడు మహిళలు సాధికారత పొందుతున్నారని అన్నారు. వారు తమ సంకల్ప శక్తితో తమ కుటుంబాలను ఆర్థికంగా మరియు సామాజికంగా ముందుకు తీసుకెళ్తున్నారు. వారు ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తే విజయం ఖాయం. మహిళలు ఏ పనినైనా అంకితభావంతో, నిజాయితీతో చేసే గుణం కలిగి ఉంటారన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సరోజ మాట్లాడుతూ సమాజ పురోగతిలో మహిళల పాత్ర ప్రత్యేకమైనది. ప్రతి అడుగులోనూ మహిళల కృషి మరియు త్యాగాన్ని సమాజం గౌరవించాలి. మహిళలు ప్రతినిధులుగా పాల్గొనడం సరిపోదు, చేరిక ద్వారా పురోగతి సాధించాలి. నేడు అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత లభిస్తోంది. బాలికలు మరింత ఉన్నత విద్యను అభ్యసించి, వారు ఎంచుకున్న రంగంలో ఉన్నత విజయాలు సాధించాలని సూచించారు. ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ బి.జి. కళావతి పరిచయ ప్రసంగం చేశారు.

ఈ సందర్భంగా వివిధ రంగాలలో పనిచేస్తున్న మహిళలను సత్కరించారు. విద్యార్థులు శ్వేత, పూజిత మరియు వారి సహచరులు ప్రార్థనలు చేసి వివరించారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గల్ఫ్ యుద్ధ ప్రభావం-----
## బళ్లారిలో హోటళ్లను తాకిన సిలిండర్ల కొరత

**బళ్లారి మార్చి 10సీమవార్త:** గల్ఫ్ యుద్ధం హోటల్ పరిశ్రమను దెబ్బతీసింది. హోటళ్లలో వంట చేయడానికి ఉపయోగించే వాణిజ్య వంట గ్యాస్ (గ్యాస్) సరఫరా ఒక సమస్య మరియు గ్యాస్‌పై ఆధారపడిన హోటళ్లు రాబోయే రెండు మూడు రోజుల్లో మూసివేయబడే అవకాశం ఉంది.




ఇరాన్ మరియు ఇరాక్ మధ్య యుద్ధం చాలా మధ్యప్రాచ్య దేశాలకు వ్యాపించింది. భారతదేశానికి సరఫరా చేసే ముడి చమురు సరఫరా తగ్గడం వల్ల, గ్యాస్ ఉత్పత్తి కూడా తగ్గడం ప్రారంభమైంది. భారతదేశంలో దేశీయ సిలిండర్ల సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండటానికి, వాణిజ్య సిలిండర్ల సరఫరాను తగ్గిస్తున్నారు.గ్యాస్ సరఫరా సంస్థ హోటల్ యజమానులకు కొన్ని రోజులు మాత్రమే సిలిండర్లను సరఫరా చేస్తామని చెప్పింది. రేణుక కిచెన్, హొయసల హోటళ్ళు ప్రసిద్ధి చెందాయి. ఇవి ఎలక్ట్రిక్ గీజర్ ఆవిరి లేదా పాతకాలపు బియ్యం పొట్టు మరియు కలప వినియోగించి వంటకాలు చేస్తారు. వారికి గ్యాస్ వినియోగం తక్కువే.అయినా వారికి కూడా ఒకటి లేదా రెండు సిలిండర్లు అవసరం. గ్యాస్ సిలిండర్లపై ఆధారపడే హోటళ్ళు సిలిండర్లు అందుబాటులో లేకపోతే మూసివేయాల్సిన పరిస్థితి తప్పదు.బేకరీలు కూడా ఈ సమస్యను ఎదుర్కొంటాయి. బేకరీ ఉత్పత్తులను అందించడానికి ఉపయోగించే పెట్రోలియం ఆధారిత ప్యాకేజింగ్ సామాగ్రి మరియు ప్లాస్టిక్ సంచులు కూడా ఖరీదైనవిగా మారాయి. ప్లాస్టిక్ కవర్లు కిలోకు రూ.50 పెరిగాయి.

## ఆర్ఓబి పనులను వేగవంతం చేయండి.

మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య.

**ధర్మవరం మార్చి 10,సీమ వార్త ;** ఆర్ఓబి పనులను ఆర్ అండ్ బి అధికారులు, ఆర్ఓబి కాంట్రాక్టర్లు వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య తెలిపారు.



ఈ సందర్భంగా కమిషనర్ తన ఛాంబర్ లో వారితో అత్యవసర సమావేశాన్ని నిర్వహించి పలు విషయాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ,ప్రజలు ఎన్నో పనుల మీద పట్టణంలో వెళుతుంటారని అటువంటి వారికి ఆర్ఓబి పనులు జరగకపోవడం వలన ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. అంతేకాక ఎక్కడబడితే అక్కడ గుంతలు ఉండడం వల్ల ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. తదుపరి ఎర్రగుంట వైయస్సార్ సర్కిల్ వద్ద కూడా చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని కట్టడి చేసే బాధ్యత ఆర్ఎన్బి అధికారులదేనని వారు స్పష్టం చేశారు. ప్రజల నుండి ఫిర్యాదులు అందక ముందే పనులు పూర్తిచేసేలా వెంటనే చర్యలు చేపట్టాలని వారు ఆదేశించారు.

## 12న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**అమరాపురం మార్చి 10 సీమవార్త:** మండల కేంద్రంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 15వసంతాలు పూర్తి అయిన సందర్భంగా ఈనెల 12న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైయస్సార్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్నట్లు మండల వైకాపా కన్వీనర్ త్రిలోక్ నాథ్ తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ,హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి , నియోజకవర్గ అబ్జర్వర్ రఘునాథ్ రెడ్డి , రాష్ట్ర ఎస్ ఈ సి కౌన్సిల్ సభ్యులు మరియు మండల పరిశీలకులు వైసీ గోవర్ధన్ రెడ్డి , శ్రీరాములు, కామరాజు ల పర్యవేక్షణలో నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్పఆధ్వర్యంలో అమరాపురం పట్టణంలో ఉన్న వైయస్సార్ విగ్రహం దగ్గర పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఏర్పాటు చేయడమైనది. మండలంలోని రాష్ట్ర స్థాయి నాయకులు ఎంపీపీ వైస్ ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచులు 11 పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి పంచాయతీల కన్వీనర్లు పంచాయతీల కమిటీ సభ్యు లు పంచాయతీ కమిటీబఫ కన్వీనర్లు పంచాయతీల అనుబంధ కమిటీ సభ్యులు పంచాయతీ పరిధిలోని సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరుతున్నారు



## ఎన్పి కుంటలో అక్రమ మట్టి తరలింపులో ట్రాక్టర్ స్వాధీనం.......

**నంబులపూలకుంట:మార్చి10 (సీమ వార్త):**నంబులపూలకుంట మండల పరిధిలో అక్రమంగా మట్టి తవ్వకంలో రవాణా జరుగుతున్నట్లు వచ్చిన సమాచారంతో తహశీల్దార్ దేవేంద్ర నాయక్ రెవెన్యూ సిబ్బంది మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల సమయంలో మట్టి తరలింపుకు ఉపయోగిస్తున్న ఒక ట్రాక్టర్ మరియు ట్రాలీని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కస్టడీలో ఉంచినట్లు తహశీల్దార్ దేవేంద్ర నాయక్ తెలిపారు.



ఈ ఘటనపై కేసు నమోదు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. అలాగే అక్రమ తవ్వకానికి ఉపయోగించిన జేజదీ వాహనం గురించి కూడా విచారణ కొనసాగుతున్నట్లు తెలిపారు.మండలంలో ఎవరైనా అక్రమంగా మట్టి తవ్వకం లేదా రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ దేవేంద్ర నాయక్ హెచ్చరించారు.

## కస్తూరిబా పాఠశాల లో అడ్మిషన్లకై దరఖాస్తు చేసుకోండి.

.....కేజీబీవీ ప్రిన్సిపల్ శిరీష




**గోరంట్ల మార్చి 10 సీమ వార్త:** మండలం లోని ఖాజాపురం నందు గల కెజీబీవీ పాఠశాల ప్రవేశింల కోసం తిరవ తరగతి మరియు మొదటి ఇంటర్ అడ్మిషన్స్ చేయడాని కి ప్రభుత్వం వుత్తర్వులు జారీ చేసిందని అందుకు అర్హులైన విద్యార్థినులు ఈ నెం 12 నుండి ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలి అని ప్రిన్సిపల్ శిరీష తెలయజేశారు. వచ్చేనెల 13 వ తేదీ నుండి 17 వ తేదీ వరకు ధృవీకరణ పత్రాలను పరిశీలించడం జరుగుతుందని మిగిలిన సమాచారం కోసం కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు

## కదిరి తేరుకు వెళ్లే భక్తులకు గోరంట్లలో అన్నదానం.

.... దామరొడ్డు అయ్యప్ప భక్త బృందం చే... 2 వేల మందికి ఉచితంగా భోజనం వసతి.

**గోరంట్ల మార్చి 10 సీమ వార్త.:** కదిరిలో జరుగుతున్న లక్ష్మి నరసింహ స్వామి తేరు ఉత్సవాలకు వెళ్లే భక్తుల సౌకర్యం పట్టణంలోని దామరవడ్డు వద్దగల అయ్యప్ప ఆలయ భక్త బృందం ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ వద్ద పెద్ద ఎత్తున మంగళవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ భక్తబృందం నిర్వాహకులు రాజశేఖర్ రెడ్డి, రంగనాథ్, మేదర శంకర, నరేంద్ర రాయల్, పట్టణ ఉపసర్పంచ్ రాజారెడ్డి, మణికంఠ, సంతోష్, పట్టణ మాజీ ఉపసర్పంచ్ సుబ్బరాయుడు తదితరుల నేతృతంలో దాదాపు 2వేల మందికి ఉచితంగా అన్నదానం చేసి తమ భక్తి భావాలను, సమాజ సేవను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో మహేష్, శ్రీనివాసులు, మధు, సైకిల్ షాప్ ఆచారి, నాగరాజు సోమశేఖర్ రెడ్డి రమేష్ గుంతపల్లి మూర్తి లోకేష్ కృష్ణారెడ్డి, ఖాజాపురం నాగరాజు, గుడిసె నాగరాజు, బేల్దారి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## పూల వ్యాపారి ఇంట... బంగారు పతకం కొట్టిన "బాహుబలి "


..... సౌత్ ఇండియా స్థాయి పవర్ వెయిట్ లిఫ్టింగ్ లో... గోరంట్ల రాఘవేంద్ర కు గోల్డ్ మెడల్.

**గోరంట్ల మార్చి 10 సీమ వార్త:** గోరంట్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల మర్రి చెట్టు కింద పూల వ్యాపారం చేసుకుంటున్న పూల ప్రసాద్ కుమారుడు రాఘవేంద్ర సౌత్ ఇండియా స్థాయి పవర్ వెయిట్ లిఫ్టింగ్ లో గోల్డ్ మెడల్ సాధించి గోరంట్లకు ఘన కీర్తి చాటాడు .బెంగళూరులో నిర్వహించిన సౌత్ ఇండియా పవర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో స్కాట్ లో 190 కిలోలు, బెంచ్ ప్రెస్ లో 107. 5 కిలోలు, డెత్ లిస్ట్ లో 165 కిలోలు, కలిపి మొత్తం 462. 5 కిలోల వెయిట్ లిఫ్టింగ్ లో సౌత్ ఇండియా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విజేత రాఘవేంద్రను కుటుంబ సభ్యులతో పాటు గోరంట్ల పట్టణ వాసులు అభినందించారు.




## ఘనంగా చింతకోటమ్మ తిరుణాలు

**టి. సుండుపల్లె, మార్చి 10 సీమ వార్త:** మండలం పరిధిలోని చిన్నగొల్లపల్లి పంచాయతీ పూజారి వాండ్లపల్లెలో వెలసిన శ్రీ చింతకోటమ్మ తిరుణాలు ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించగా, సోమవారం రాత్రి రంగురంగుల విద్యుత్ దీపాలంకరణల మధ్య చాందినీ బండ్లను కట్టి భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు రమణ గౌడ్ ఆధ్వర్యంలో చింతకోటమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు మరియు బంధుమిత్రులకు విందు ఏర్పాటు చేశారు. తిరుణాల సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.



## ప్రశ్నాపత్రాలను భద్రపరిచిన విద్యాశాఖ అధికారులు

**టి. సుండుపల్లె, మార్చి 10 సీమ వార్త:** ఈ నెల 16వ తేదీ నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన సెట్1 ప్రశ్నాపత్రాలను మండల విద్యాశాఖ అధికారి బి. వెంకటేష్ నాయక్ మరియు అడిషనల్ రూట్ ఆఫీసర్, వీరబల్లి మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య ఆధ్వర్యంలో, సిబ్బంది సహకారంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచారు.మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీకే రాచపల్లి పరీక్షా కేంద్రంలో 222 మంది విద్యార్థులు, సుండుపల్లె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 262 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. మొత్తం 484 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతారని ఎంఈఓ తెలిపారు.



## 12 నుండి కేజీబీవీలో 6వ తరగతికి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు- ప్రిన్సిపాల్ అనిత



**అమరాపురం మార్చి 10 సీమవార్త:** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో 202627 విద్యా సంవత్సరమునకు గాను 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఆన్ లైన్ ద్వారా ఈనెల 12 నుండి ఏప్రిల్1 తేదీ వరకు దరఖాస్తులను అర్హత కలిగిన బాలికల నుండి స్వీకరించనున్నట్లు కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ అనిత తెలిపారు. అదేవిధంగా ఏప్రిల్ 13న ఎంపికైన బాలికల జాబితాను విడుదల చేయనున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలో 6వ తరగతిలో 40 సీట్లు ఉన్నట్లు,ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న బాలికలు అర్హులన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతం 1,20,000 లోపు,పట్టణ ప్రాంతం 1,44,000 లోపు కలిగి ఉండాలన్నారు. ప్రవేశ ప్రాధాన్యతను బట్టి బడి బయట ఉన్న బాలికలు, అనాథలు,అర్ధ అనాథలు, దివ్యాంగులు కనీసం 40% వికలాంగత్వం కలిగిన బాలికలు అర్హులని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉచిత నివాసంతో కూడిన నాణ్యమైన విద్యను పొందవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు

## విద్యుత్ బిల్లు ప్రవేశపెడుతున్న తీరును నిరసిస్తూ ప్రతిఘటన



**బళ్లారి, మార్చి 10 సీమ వార్త:** ప్రస్తుత విధానసభ సమావేశంలో విద్యుత్‌ను ప్రైవేటీకరించడానికి ఉద్దేశించిన విద్యుత్ బిల్లు 2025ను ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ నగరంలో నేడు వివిధ సంస్థలు నిరసన తెలిపాయి. విద్యుత్ రంగం ప్రజల వినియోగానికి మాత్రమే ఉపయోగపడుతుంది. లేకపోతే, దానిని ప్రైవేటీకరిస్తే, అది లాభదాయకమైన వ్యాపారంగా మారుతుంది మరియు ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తుంది. కాబట్టి, ఈ బిల్లును అమలు చేయకూడదని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా, ఏఐఈసీఏ నాయకుడు ఆర్. సోమశేఖర్ గౌడ, ఏఐటీయూసీ నాయకులు ఏ. దేవదాస్, డాక్టర్ ప్రమోద్, శాంత, ఏఐకేఎంఎస్ యొక్క గోవింద్, గురల్లి రాజా మరియు సురేష్, కిరణ్, హనుమంతప్ప, ఆంటోనీ, చేతన్, పుష్ప వంటి అనేక మంది వినియోగదారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి : ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర మార్చి 10 సీమ వార్త** గ్రామీణ ప్రాంతాలలో వేసవి రాక మునుపే తాగునీటి సమస్య రాకుండా సర్పంచులు చేపట్టాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని టిడి పల్లి తండాలో ఆయన పర్యటించారు. వినూత్న రీతిలో ఎవరికీ తెలియకుండా హెల్మెట్ ధరించి గ్రామాల్లో పర్యటించారు. మహిళలు అక్కడికి చేరుకొని తమ గ్రామంలో తాగునీటి సమస్య నెలకొందని తెలుపగా ఆ సమస్య పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని తెలియజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాలలో ఏ గ్రామాలను తాగునీటి సమస్య రాకుండా చూస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## రైల్వే నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర మార్చి 10 సీమ వార్త :** కర్ణాటక ప్రాంతం తుమకూరు నుండి రాయదుర్గం వరకు జరుగుతున్న రైల్వే పనులను మంగళవారం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పరిశీలించారు, ఇప్పటికే కళ్యాణ్ దుర్గం నుండి మడకశిర వరకు చురుకుగా సాగుతున్న రైల్వే పనులను ఎమ్మెల్యే ఎంఎస్ రాజు స్వయాన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే రైల్వే పనులు పూర్తి చేసి రైలు నడపడానికి కృషి చేస్తామన్నారు. ఇప్పటికే కేంద్రమంత్రి సోమన్నతో రైల్వే పనుల విషయాలు తదితర విషయాలపై ఆయనతో చర్చించడం జరిగిందని రైల్వే సహాయ మంత్రి సోమన్న కూడా గతంలో రెండు మూడుసార్లు పర్యటించి రైల్వే పనులు పూర్తి చేయడానికి తమ వంతుగా కృషి చేస్తామని తెలియజేయడం జరిగిందన్నారు.

## సేంద్రీయ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన బిజెపి నాయకులు



**ధర్మవరం రూరల్ మార్చి 10 (సీమవార్త):** చెన్నేకొత్తపల్లి మండలం బసంపల్లి గ్రామంలోని సేంద్రియ ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని ధర్మవరం బిజెపి నాయకులు సందర్శించారు. ధర్మవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమతి అంబటి అరుణ శ్రీ మరియు నేషనల్ కౌన్సిల్ మెంబర్ అంబటి సతీష్ కుమార్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రం సందర్శించి సేంద్రీయ పంటలు పండించే విధానం మరియు వాటి వల్ల కలిగే లాభాలను అడిగి తెలుసుకున్నారు .ప్రకృతి వ్యవసాయ శిక్షణ నిపుణులు డాక్టరేట్ నాగరాజ్ రసాయనాలు లేకుండా దేశి ఆవు పేడ, గోమూత్రం,బెల్లం , నవధాన్యాల పిండితో పంటలు పండించే విధానాన్ని వివరించారు.నాగరాజ్ గత 15 సంవత్సరములుగా ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలలో శిక్షణ తరగతులు నిర్వహించి రైతులకు అవగాహన కల్పిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, జిల్లా మైనార్టీ జనరల్ సెక్రటరీ ఎస్.నబీరసులు, పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు నాగభూషణాచారి, కిసాన్ మోర్చా జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ గాండ్లపర్తి మల్లికార్జున,32 వ వార్డు బిజెపి నాయకులు చెన్న ఆదినారాయణ,పట్టణ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎం. కలీం,బిజెపి నాయకులురోషన్ జమీర్, మరియు ఈశ్వర్ నాయక్ పాల్గొన్నారు.



# కబరస్తాన్ కాంపౌండ్, సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి శంకుస్థాపన




**బళ్లారి, మార్చి 11 సీమ వార్త:** వడ్డరబండే షాదీ మహల్ పనులు త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి తెలిపారు. మంగళవారం నగరంలోని 3వ వార్డులో ముస్లిం ఖబర్స్థాన్ కాంపౌండ్ మరియు సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి మాట్లాడారు. ఇప్పటికే నిర్ణయించినట్లుగా, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ సయ్యద్ నాసిర్ హుస్సేన్ మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జమీర్ అహ్మద్ సహకారంతో, నగరంలో మొత్తం రెండు షాదీ మహల్స్ నిర్మించనున్నారు. ఇది పేద పిల్లల వివాహాలను సులభతరం చేస్తుందని ఆయన అన్నారు. నగరంలోని ముస్లిం సమాజంలోని యువత సామాజిక కార్యకలాపాల్లో పాల్గొనాలని మనమందరం కోరుకున్నాము మరియు నేడు, యువత నగరంలోని ఈద్గా మరియు స్మశానవాటికలను శుభ్రపరచడం, రక్షించడం మరియు అందంగా తీర్చిదిద్దే పనిని చేశారని ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి అన్నారు మరియు ఈ నగరంలోని నివాస ప్రాంతాలను అందంగా తీర్చిదిద్దడానికి మనమందరం కృషి చేయాలని అన్నారు.భూమి పూజ తర్వాత, యూత్ రెవల్యూషన్ టీం సభ్యులను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ సందర్భంగా, వక్ఫ్ బోర్డు మాజీ అధ్యక్షుడు హుమాయున్ ఖాన్, మునిసిపాలిటీ సభ్యులు ఎం. ప్రభంజనకమార్, నాజు, ఆసిఫ్, కాంగ్రెస్ నాయకులు అయాజ్ అహ్మద్, దాదాభాయ్, కణేకల్ మెహబూబసాబా, హుస్సేన్ పీరా, యూనస్ భాయ్, మహమ్మద్ భాయ్, ఉస్మాన్, అన్వర్, అర్షద్, అతిక్, తౌసీఫ్, సమీర్, అఫాక్, నూర్, ఫరాజ్, తబ్రేజ్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధరామయ్య 17వ బడ్జెట్ అభివృద్ధి శూన్యం - రాష్ట్రం రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో మునిగిపోతోంది:

**- రాష్ట్ర బిజెపి సెల్ కమిటీ కోఆర్డినేటర్ ఎస్. దత్తాత్రేయ ఆరోపణ**




**బళ్లారి, మార్చి 10 సీమ వార్త:** ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమర్పించిన 17వ బడ్జెట్ చాలా పేలవమైన మరియు అభివృద్ధి రహిత బడ్జెట్ అని రాష్ట్ర బిజెపి సెల్ కమిటీ కోఆర్డినేటర్ దత్తాత్రేయ ఆరోపించారు. మంగళవారం నగరంలోని పత్రికా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హామీ పథకాల భారం కారణంగా రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసే స్థితికి చేరుకుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పుల్లో మునిగిపోయిందని, బడ్జెట్‌లో రూ.1.32 లక్షల కోట్ల కొత్త అప్పును చూపించారని విమర్శించారు. యడియూరప్ప పరిపాలనలో దాదాపు రూ.1,11,144 కోట్ల అప్పు ఉండగా, ఇప్పుడు అప్పు గణనీయంగా పెరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి ఇది ఆందోళనకరమైన పరిణామమని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని కాంట్రాక్టర్లకు దాదాపు రూ.1,11,144 కోట్లు బకాయిపడ్డాయి. రూ.37,000 కోట్ల బకాయిలు చెల్లించలేదు. అదేవిధంగా, 57,000 కంటే ఎక్కువ ప్రభుత్వ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడానికి బడ్జెట్‌లో ప్రతిపాదన లేదు. ఈ ప్రభుత్వం యువత మరియు మహిళలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని చెప్పారు. పరిశ్రమలను ప్రోత్సహించడానికి ఎటువంటి పథకాలు లేకుండా పెట్టుబడులు పూర్తిగా నిలిచిపోతున్నాయి. ప్రభుత్వ నిధుల్లో ఎక్కువ భాగం హామీ పథకాలకే ఖర్చు చేస్తున్నారని, ఇది రాష్ట్ర అభివృద్ధికి హానికరమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.
రాష్ట్రంలో గుంతలు మూసివేయడానికి కూడా డబ్బు లేని దారుణమైన పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకుల మధ్య అంతర్గత రాజకీయ కలహాలు కారణంగా రాష్ట్ర అభివృద్ధి దాదాపు పదేళ్లు వెనక్కి పోయిందని ఆయన ఎద్దేవా చేశారు. బిజెపిలో మీడియా, సోషల్ మీడియా, చట్టం, వైద్యం, సహకారం, మత్స్యకార మరియు అసంఘటిత కార్మికుల సెల్‌లు సహా మొత్తం 24 సెల్‌లు పనిచేస్తున్నాయి. ఆయుష్మాన్ కార్డ్ మరియు బీమాతో సహా వివిధ ప్రభుత్వ పథకాల గురించి అసంఘటిత కార్మికులలో అవగాహన కల్పించడానికి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.

# రిలే నిరాహార దీక్షకు మద్దతు పలికిన నాయి బ్రాహ్మణులు.

**- దేవాలయాలు ప్రభుత్వ ఆధీనంలో ఉండరాదు.**

**- జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప యాదవ్.**




**ధర్మవరం మార్చి 10, సీమ వార్త ;** మన హిందూ దేవాలయాల పరిరక్షణ, మన హక్కు లు మనం కాపాడుకునే ఉద్దేశంతో మన వంతు బాధ్యతగా దీక్ష చేపట్టిన శిబిరానికి మా సమస్యలు పరిష్కారం అయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని, అంతవరకు రిలే నిరాహార దీక్షలు ఆపము అని, దేవాలయాలు ప్రభుత్వ ఆధీనంలో ఉండరాదని జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప యాదవ్ తెలిపారు.గత 12 రోజులుగా దీక్షలు చేస్తున్న వీరికి విశేష స్పందన రావడం జరిగింది. ఈ సందర్భంగా వారు తాసిల్దార్ కార్యాలయ ముందు రిలే నిరాహార దీక్షా 12వ రోజుకు చేరుకుంది. నిర్వహించారు. ఈ రిలే నిరాహార దీక్షకు మద్దతుగా పట్టణానికి చెందిన నాయి బ్రాహ్మణ వాయిద్య కార్మికుల సంఘం బ్యాండు వాయిద్యంతో రిలే నిరాహార దీక్షలో నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ, మాకు మద్దతు తెలిపినందుకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆనాటి నుండి ఈనాటి వరకు హిందూ దేవాలయాలలో జరుగుతున్న అన్యాయాలు, పరిష్కరించని సమస్యలపై హిందూ సమ్మేళనా కమిటీ పోరాటం చేస్తుందని తెలిపారు.
గత కొన్ని సంవత్సరాలుగా తాము హిందూ ధర్మం కాపాడడం కోసం అనేక పోరాటాలు సల్పడం జరిగిందని, సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఈ నిరాహార దీక్షల చేస్తున్నామని తెలిపారు. దేవాలయాలను ప్రభుత్వ ఆధీనం నుండి తొలగించాలని, స్వతంత్ర హిందూ సనాతన బోర్డు ఏర్పాటు చేయాలని, విద్యా సంస్థలలో హిందూ ధర్మ బోధన అనుమతించాలని, దేవాలయ మాన్యాలు ఆక్రమణలు తొలగించాలని, హిందూ మైనారిటీ విద్యాసంస్థలు ఏర్పాటుకు అనుమతించాలని, పూజారులకు 15వేల రూపాయలు నెలసరి వేతనం ఇవ్వాలని, పల్లెటూరు లలో ప్రజల ప్రాణాలు కాపాడడానికి పల్లెటూరు హాస్పిటల్ లో 24 గంటల పాటు ఎంపీపీ ఎస్ డాక్టర్ అందుబాటులో ఉండాలని, ప్రతి పీహెచ్సీ లో ముగ్గురు ఎంపీపీ ఎస్ డాక్టర్లను ప్రభుత్వం వెంటనే నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లింగమయ్య, రమణ, లింగమూర్తి ,శ్రీరాములు, ఆంజనేయులు, సాయి ప్రసాద్, దామోదర్, చలపతి, సుబ్బరాయుడు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ సామాగ్రి పంపిణీ.

**- 36వ జనసేన పార్టీ వార్డు ఇంచార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి.**



**ధర్మవరం మార్చి 10, సీమ వార్త :** ధర్మవరం పట్టణంలోని కొత్తపేట నందు గల శ్రీ సీతా రామాంజనేయ కళ్యాణ మండపం నందు హౌసింగ్ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ సామాగ్రిని పంపిణీ కార్యక్రమం 36వ జనసేన పార్టీ వార్డు ఇన్చార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి చేతులు మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు కరెంటు వైర్లు, స్విచులు, స్విచ్ బోర్డులు, లెట్రిన్ బేషన్లు, బాత్రూం పి వి సి డోర్స్, పైపులు ఉచితంగా ఇంటికి కావాల్సిన సామాగ్రిని అందజేశారు. ఆయన మాట్లాడుతూ, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి రెడ్డి ఆదేశాల మేరకు వార్డులోని అర్హులైన లబ్ధిదారులకు ఇంటి సామాగ్రిని పంపిణీ చేశామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. తాగునీటి సమస్యల పరిష్కారమే ధ్యేయం గా పని చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన కొద్దిరోజుల్లోనే అనేక అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఆఫీస్ ఏఈ చిరంజీవి, డి ఈ, సచివాలయం అమినిటీస్ జగదీష్, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.



## కాకినాడ చేరుకున్న వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి



**మడకశిర మార్చి 10 సీమ వార్త:** సత్యసాయి జిల్లా నుంచి బుధవారం 11వ తేదీ జరగబోయే ఎస్సి సెల్ కార్యవర్గ సమావేశానికి కాకినాడకు చేరుకున్న రాష్ట్ర జిల్లా, మండల ఎస్సీ సెల్ నాయకులు .
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శులు, ఓ.డీ.సీ ఆంజనేయులు, పుట్టపర్తి నరసింహులు,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్సులు నీలకంఠాపురం తిప్పేస్వామి,చౌడప్ప, సత్య సాయి జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు భాస్కర్, పుట్టపర్తి నియోజకవర్గం ఎస్సి సెల్ అధ్యక్షులు గంగిశెట్టి, కదిరి ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహులు, నల్లమడ ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకరప్ప తదితర నాయకులు కాకినాడకు చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో హాజరవుతున్నామని వచ్చే ఎన్నికల్లో ఆయనను ముఖ్యమంత్రిగా చేయడమే ప్రధానంగా తమ పని చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలలో సత్తా చాటిన

# మల్టీ స్టార్ బుడోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు.

- కోచ్ ఇనాయత్ భాషా, నవ్య శ్రీ.

**ధర్మవరం మార్చి 10,సీమ వార్త :** జాతీయ స్థాయి కరాటే పోటీలలో ధర్మవరం పట్టణానికి చెందిన మల్టీ స్టార్ బుడోన్ కరాటే అకాడమీ విద్యార్థులు తమ సత్తా చాటారని కరాటే అండ్ జూడో కోచ్ ఇనాయత్ భాషా, నవ్యశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మార్చి నెల 8వ తేదీ చిలకలూరిపేట పలనాడు జిల్లాలో నిర్వహించినటువంటి షోటౌకన్ కరాటే అకాడమీ వారి ఆధ్వర్యంలో వాసవి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. కోచుల ఆధ్వర్యంలో కరాటే శిక్షణలో పొందుతున్నటువంటి విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే పోటీలలో పాల్గొని దాదాపు 25 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది అని, ఈ పోటీలో కటా, కుమ్మితే విభాగాలలో పాల్గొని - 20 కేజీ కటా విభాగంలో సంద కార్తికేయన్ గోల్డ్ గోల్డ్ మెడల్, కుమిత విభాగంలో బ్రాంచ్ కె. మనీష్ చంద్ర, కటా విభాగంలో గోల్డ్ మెడల్, కుమిత విభాగంలో సిల్వర్ మెడల్, అలానే కే. దీపిక చంద్ర కుమిత విభాగంలో సిల్వర్ మెడల్ ,గౌతమ్ రుద్ర కటా విభాగంలో సిల్వర్ మెడల్ ,కుమిత విభాగంలో సిల్వర్ మెడల్ హరిణి కట వీభాగంలో గోల్డ్ మెడల్ కుమిత విభాగంలో సిల్వర్ మెడల్ శ్రీ శక్తి స్వరూప్ కటా విభాగంలో బ్రాంచ్ మెడల్ ఎస్. మనీష్ కటా విభాగంలో సిల్వర్ మెడల్ కుమిటే విభాగంలో బ్రాంచ్ మెడల్ హేమంత్ కటా విభాగంలో గోల్డ్ మెడల్ కుమ్మితే భాగంలో సిల్వర్ మెడల్ .లికిత కటా విభాగంలో సిల్వర్ మెడల్ కుమితే విభాగంలో బ్రాంచ్ మెడల్ ఆఫ్రోజ్ కటా విభాగంలో సిల్వర్ కుమ్మితే విభాగాలలో సిల్వర్ మెడల్ యువ సంధ్యా కటా విభాగంలో గోల్డ్ మెడల్ కుమిటే విభాగంలో బ్రాంచ్ మెడల్ వి. సింధు కటా విభాగంలో గోల్డ్ కుమ్మితే విభాగంలో సిల్వర్ మెడల్ విష్ణు కటవి భాగంలో సిల్వర్ కుమిటే విభాగంలో గోల్డ్ మెడల్ సుస్మిత కటావిభాగంలో సిల్వర్ కుమిత విభాగంలో సిల్వర్ ప్రణవి కటావి భాగంలో సిల్వర్ కుమ్మితే సిల్వర్ హారిక కటా విభాగంలో గోల్డ్ కుమ్మితే విభాగంలో సిల్వర్ అర్షియా కటా విభాగంలో సిల్వర్ కుమ్మితే విభాగంలో బ్రాంచ్ బ్లాక్ బెల్ట్ మైనస్ 55 కేజీ పి.మహీధర్ కటా విభాగంలో గోల్డ్ కుమ్మితే విభాగంలో సిల్వర్ మెడల్ సుశాంక్ కటా విభాగంలో సిల్వర్ మెడల్ కుమ్మితే విభాగంలో బ్రాంచ్ మెడల్ లోహిత్ సాయి కటా విభాగంలో సిల్వర్ కుమ్మితే



విభాగాలలో బ్రాంచ్ జితేంద్ర కటా విభాగంలో సిల్వర్ కుమ్మితే విభాగంలో బ్రాంచ్ పార్థసారథి కటా విభాగంలో సిల్వర్ కుమ్మితే విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి విద్యార్థులను అభినందిస్తున్న ప్రోటోకన్ కరాటే అకాడమీ కరాటే మాస్టర్ వారి ఆధ్వర్యంలో మెడల్స్ ప్రశాంశ పత్రాలు అందజేయడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సాధించిన పథకాలు గోల్డ్ 18,సిల్వర్ 12 ,బ్రాంచ్ 8 మొత్తం 48 అని తెలిపారు.

## ప్రజల మౌలిక సదుపాయాల

# సమస్యల పరిష్కారమే లక్ష్యం : హరీష్ బాబు

- సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ పనులపై సాయి నగర్ కాలనీలో పరిశీలన

**ధర్మవరం రూరల్ మార్చి 10 (సీమవార్త):** ధర్మవరం పట్టణంలోని సాయి నగర్ కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలపై ప్రజల అభ్యర్థన మేరకు మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వం వెంటనే స్పందించి చర్యలు చేపట్టింది. సోమవారం సాయి నగర్ కాలనీకి చెందిన పలువురు కాలనీ వాసులు మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయాన్ని సందర్శించి తమ ప్రాంతంలో ఉన్న సమస్యలను వివరించారు. ముఖ్యంగా కాలనీలో పెండింగ్‌లో ఉన్న సిమెంట్ రోడ్ల నిర్మాణం, డ్రైనేజ్ కాలువల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల కొరత వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మంత్రి గారి కార్యాలయం దృష్టికి తీసుకువచ్చారు. కాలనీ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రం అందజేశారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వం





నేపథ్యంలో మంగళవారం ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు స్వయంగా సాయి నగర్ కాలనీని సందర్శించి అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలోని రహదారులు, డ్రైనేజ్ వ్యవస్థ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానికులతో మాట్లాడి వివరంగా తెలుసుకున్నారు. కాలనీ అభివృద్ధి కోసం అవసరమైన పనులను అధికారులతో సమన్వయం చేసి దశలవారీగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని హరీష్ బాబు తెలిపారు. అలాగే ధర్మవరం పట్టణంలోని ప్రతి కాలనీ అభివృద్ధి చెందేలా మంత్రి సత్య కుమార్ యాదవ్ కట్టుబడి ఉన్నారని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటిపై వెంటనే స్పందించి పరిష్కారం చూపడం తమ బాధ్యత తెలియజేశారు.

# శ్రీ అక్కమ్మ దేవతల జాతర అంగరంగ వైభవంగా నిర్వహించాలి

--భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

--గర్భగుడిలో నలుగురు పూజారులు చాలు

--డ్రోన్లతో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలి

--పానకాల మొక్కులు తీర్చుకునే భక్తులకు ప్రత్యేక మార్గం

**కళ్యాణదుర్గం, మార్చి 10 సీమవార్త:** కళ్యాణదుర్గం పట్టణంలో జరిగే శ్రీ అక్కమ్మ దేవతల జాతరను సర్వశోభితంగా, అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని టిడిపి యువనేత ధర్మతేజ సూచించారు. మంగళవారం శ్రీ అక్కమ్మ దేవాలయంలో జాతర ఏర్పాట్లను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, డీఎస్పీ రవిబాబు, గ్రామ పెద్దలతో కలిసి ఆయన పరిశీలించారు. జాతరకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. జాతర సమయంలో భారీ రద్దీ ఉండే అవకాశం ఉన్నందున పోలీసు బందోబస్తును కట్టుదిట్టం చేయాలని, అవసరమైతే డ్రోన్ల ద్వారా కూడా పర్యవేక్షణ చేపట్టాలని



సూచించారు. వేసవి కాలం నేపథ్యంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా తాగునీరు, క్యూలైన్ వంటి సదుపాయా లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే ఆలయం గర్భగుడిలో ఒకేసారి నలుగురికి మించి పూజారులు ఉండకుండా ఎండోమెంట్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపవాస వ్రతంతో పానకాల మొక్కులు తీర్చుకునే భక్తులకు ప్రత్యేక ద్వారం ద్వారా ఆలయ ప్రవేశం కల్పించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, అధికారు లు, పార్టీ నాయకులతో కలిసి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతర ఏర్పాట్లు



సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాల ని ఎమ్మెల్యే సురేంద్రబాబు సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పద్మావతి, మాజీ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందరాజులు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, తహసీల్దార్ భాస్కర్, మున్సిపల్ చైర్మన్ భర్త తలారి సోమశేఖర్, కౌన్సిలర్ వెంకటేశులు, పట్టణ అధ్యక్షుడు డిష్ మురళి, మాజీ కౌన్సిలర్ గోపాల్, నాయకులు తలారి సత్తి, తిమ్మారెడ్డి, ఎండోమెంట్ అధికారులు, పోలీసులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి 100 పడకల అభివృద్ధికి చర్యలు

**ధర్మవరం రూరల్ మార్చి 10 (సీమవార్త):** ధర్మవరం పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో పాత ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రి నుండి 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడానికి చర్యలు వేగవంతం అవుతున్నాయి. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ఈ ప్రతిపాదనపై అధికారులు మంగళవారం పరిశీలన చేపట్టారు. ఆరోగ్య శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ రమేష్ నాథ్‌తో కలిసి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, పాత ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. ఆసుపత్రి భవనం, అందుబాటులో ఉన్న సదుపాయాలు, వైద్య సేవల విస్తరణకు అవసరమైన వసతులపై అధికారులతో చర్చలు జరిపారు. ప్రస్తుతం 50 పడకలతో పనిచేస్తున్న పాత ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా ధర్మవరం పట్టణం మరియు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే అవకాశముందని అధికారులు తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు, అదనపు పడకలు, వైద్య సిబ్బంది వంటి సదుపాయాలను పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. అలాగే ధర్మవరం ప్రజలకు మరింత మెరుగైన ప్రసూతి మరియు శిశు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో మదర్ అండ్ చైల్డ్



హాస్పిటల్ (ఎం.సి. హెచ్) కు కొత్త భవనం మంజూరు చేసే అంశంపై కూడా ఈ సందర్భంగా చర్చ జరిగింది. ఈ ప్రతిపాదనపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తున్నదని, త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ధర్మవరం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మంత్రి గారి చొరవతో ధర్మవరం ప్రాంతంలో వైద్య రంగ అభివృద్ధికి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. పాత ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడం మరియు మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్‌కు కొత్త భవనం మంజూరు కావడం ద్వారా ధర్మవరం ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. అధికారులు కూడా మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ఈ పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధర్మవరం ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వైద్య రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని వారు స్పష్టం చేశారు.

## ఘనంగా ఆధునిక

## విద్య వైతాళికురాలి వర్ధంతి వేడుకలు



**మడకశిర మార్చి 10 సీమ వార్త** :మండల పరిధిలోని ఎంపీయుపిఎస్ టి.డి.పల్లి నందు మంగళవారం ప్రధానోపాధ్యాయులు కే భూతన్న ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే. భూతన్న మాట్లాడుతూ సమాజ సంకెళ్ళను తెంచుకొని మహిళల హక్కుల కోసం, మానవత విలువల కోసం, వంచనకు గురైన గర్భస్థ వితంతువుల కోసం, బహుజనుల విద్యా వికాసం కోసం ముఖ్యంగా మన ఆడపిల్లల చరిత్ర, వర్తమానం, భవిష్యత్ ను అక్షరాలతో జ్ఞాన జ్యోతులను వెలిగించాలని అక్షర విప్లవానికి శ్రీకారం చుట్టి అహర్నిశలు శ్రమించిన గొప్ప విద్యా వేత్త, కరువు, ప్లేగు పూణే నగరాన్ని చిగురుటాకుల వణికించినప్పుడు ధైర్యంగా నిలబడి పేద, బడుగు బలహీన వర్గాలు,పిల్లలు,వృద్ధులకు ఎన్నో సేవలను అందించిన గొప్ప మానవతా వాది.కుల వివక్షత, అంటరానితనం,బాల్య వివాహాలు, ఎండగట్టిన గొప్ప సాంఘిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే కనుక ఆమె జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సి.పి. రవీంద్ర కె.రఘు నాథ్ రావు, పరమేశ్వర్, ముబీనా, సరితా, చైతన్య విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి రథోత్సవంలో

## పాల్గొనకుండా గృహ నిర్బంధించడం దారుణం.

బిజెపి నాయకులు సింగల్ విండో డైరెక్టర్ ఎస్ చంద్రశేఖర్



**మడకశిర మార్చి 10 సీమ వార్త:** భారతీయ జనతా పార్టీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ విష్ణువర్ధన్ రెడ్డి ని శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవంలో ఒక భక్తుడిగా పాల్గొనకుండా అడ్డుకున్న కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ మానసికంగా ఆందోళన చెందుతూ దేవుడి దగ్గర కూడా రాజకీయాలు చేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ నేత శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి ని కదిరి లో జరిగే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవంలో పాల్గొనకుండా పోలీసుల ద్వారా ఆంక్షలు విధిస్తూ బిజెపి నాయకులలను గృహనిర్బంధం చేయటం దారుణం. భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వంలో భాగంగా ఉన్నప్పటికీ కూడా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే వైఖరి దారుణం. దీనికి రానున్న రోజుల్లో కందికుంట వెంకటప్రసాద్ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.అని బిజెపి జోనలించార్జ్ సింగల్ విండో డైరెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే కి ఘనమైన నివాళులు



**మడకశిర మార్చి 10 సీమ వార్త** పట్టణంలోని పెనుగొండ రోడ్డు నందుగల నాలుగవ వార్డులో ఉన్న మండల ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్వహించడం జరిగింది. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది .ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్త్రీల విద్య కోసం ఎన్నో అవమానాలు చిత్కారాలు భరించిన సావిత్రిబాయి పూలే గారు మనందరికీ ఆదర్శనీయులు అని కొనియాడా రు మహిళలు విద్యాపరంగా అభివృద్ధి చెందితేనే ఈ దేశం అభివృద్ధి చెందుతుంది అని తెలియజేశారు. అందువలన బాలికలు బాగా చదువుకొని ఉన్నత స్థానానికి వెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింద. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు వీణ ,అలుఅంకన, మెహరున్నీసా , పద్మజా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలలో గర్భాశయ

## కాన్సర్ ను నివారించడానికి వ్యాక్సిన్




**సోమందేపల్లి మార్చి 10 సీమ వార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ఓంకార్ అధ్యక్షతన మండల అభివృద్ధి కార్యాలయం ఏఓ నరసింగరావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు ముఖ్య అతిథులుగా మంగళవారం హ్యూమన్ ప్యాపిలోమా వైరస్ వాక్సిన్ ను ఆరోగ్య కేంద్రం నందు లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వాక్సిన్ ముఖ్యంగా మహిళలలో గర్భాశయ కాన్సర్ ను నివారించడానికి ఉపయోగ పడుతుందని, ప్రస్తుతం 14 సం"లు నిండిన మరియు 15 సం" లోపు ఉన్న ఆడపిల్లలకి వేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ వయసులో ఉన్న ఆడపిల్లలు అందరూ ఆయా గ్రామాలలోని ఏ ఎన్ ఎమ్ ల దగ్గర మీ పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. మొదటి విడతలో 262 మందిని నమోదు చేసుకోవడం జరిగిందని తదుపరి నమోదుల తరువాత మలివిడత వాక్సిన్ అందించడం జరుగుతుందన్నారు. ఈ వాక్సిన్ వేసుకోవడం వలన కొద్దిగా నొప్పి, వాపు, స్వల్పంగా జ్వరం రావడం మినహా ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో పి ఎచ్ ఎన్ పార్వతి, పర్యవేక్షకులు రవీంద్ర, సి. ఎచ్ ఓ లు, ఏ ఎన్ ఎమ్ లు, ఆశాలు పాల్గొన్నారు.

## వెంకటగారిపల్లిలో 15 మేకలు ఆకస్మిక మృతి

జీవనాధారం పోయిందని బోరున విలపించిన రైతు నాగప్ప

...వెంటనే స్పందించిన పశుసంవర్ధక శాఖ జెడి శుభదాస్..


పంచనామా చేసి...రైతుకు న్యాయం చేస్తామన్న జెడి.





**జిల్లా బ్యూరో పుట్టపర్తి మార్చి10 (సీమవార్త) :-** పుట్టపర్తి మండల పరిధిలోని వెంకటగారి పల్లి గ్రామంలో హరిజన నాగప్ప కి చెందిన15 మేకలు ఒక్కసారిగా మంగళవారం మృతి చెందాయి. బాధితుడు, గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు ఉదయం వెంకటగారిపల్లి సమీపంలోని అడవిలో మేకలను మేపుకుంటూ వస్తున్న తరుణంలో మధ్యాహ్న సమయంలో ఉన్నట్లుండి ఒక్కొక్క మేక మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మొత్తం 16 మేకలు ఉండగా అందులో 15 అక్కడే మృతి చెందాయని, మిగిలిన 1 కూడా అనారోగ్యంతో ఉండడంతో గ్రామానికి తీసుకువచ్చారు. విషయాన్ని వెంకట గారి పల్లి సర్పంచ్ భర్త ఓబులేసు పశుసంవర్ధక శాఖ అధికారులకు సమాచారం చేరవేయడంతో , వెంటనే స్పందించిన పశు సంవర్ధక శాఖ జిల్లా జెడి శుభదాస్ తన బృందంతో అక్కడికి చేరుకుని, మృతి చెందిన మేకలతో పాటు ప్రాణంతో ఉన్న ఒక్కదానికి వైద్యం చేశారు. మేకలు మృతి చెందడంతో రైతు హరిజన నాగప్ప తీవ్ర మనస్థాపానికి గురి అయ్యాడు. వీటివలన తన కుటుంబాన్ని పోషించుకునేవాడని ఈ ఆసరా కోల్పోవడంతో రైతు కు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందని బోరున విలపించారు. రైతును పశుసంవర్ధక శాఖ ఆదుకోవాలని సర్పంచ్ లక్ష్మీదేవి ఓబులేసు, గ్రామస్తులు కోరారు.

## నిడిమామిడమ్మా ,పోతులయ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠ



**పుట్టపర్తి మార్చి 10 సీమ వార్త.:** పుట్టపర్తి మండల పరిధిలోని కొత్త నిడిమామిడి గ్రామంలో మంగళవారం నిడిమామిడమ్మ, పోతులయ్య స్వామి. విగ్రహాలను ప్రతిష్టించారు. తెల్లవారుజామున వేద పండితుల మంత్రు చరణల మధ్య విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. మాజీ మంత్రి కి ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పూలమాల వేసి అపూర్వ స్వాగతం పలికారు. నిడిమామిడమ్మా దేవత, పోతులయ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆలయంలో పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు ఆయనకు అందజేశారు. రాష్ట్రంలో పుట్టపర్తి నియోజవర్గం అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కూటమి పార్టీల నాయకులు మండల టీడీపీ కన్వీనర్ విజయకుమార్ , సహకార సొసైటీ అధ్యక్షులు, శ్రీరామి రెడ్డి, టీడీపీ నాయకులు బొమ్మయ్య , బుగ్గపల్లి నాగరాజు , ఆంజనేయులు ,మేహరాలి, వీరభద్ర, శ్రీరాములు, శంకరప్ప ,నాగరాజు ,డీలర్ చంద్ర ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## గుర్తుండి పోయేలా... గుత్తి ఉత్సవాలు..!!



-మొదటిపేజీ తరువాయి

కమిటీ, మెమెంటోస్ కమిటీ, శానిటేషన్ అండ్ డ్రింకింగ్ వాటర్ సప్లై కమిటీ, పబ్లిక్ మొబైలైజేషన్ కమిటీ, ట్రాన్స్పోర్టేషన్ కమిటీ, స్కూల్ కాంపిటీషన్స్ కమిటీ, సేఫ్టీ, సెక్యూరిటీ అండ్ పార్కింగ్ కమిటీ, మెడికల్ క్యాంపుల కమిటీ లాంటివి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉత్సవాలను ఆయా శాఖల జిల్లా అధికారులు బాధ్యతగా తీసుకొని పనిచేయాలని, ఆయా శాఖల పరిధిలో వివిధ కార్యక్రమాలను చేపట్టేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఖ్యాతి పెంపొందించేలా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, తాగునీరు ఏర్పాటు ఉండాలని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, రోడ్లు పరిశుభ్రంగా ఉంచడం, క్లీనింగ్ అండ్ శానిటేషన్ ఏర్పాటు, విస్తృతంగా ప్రచారం నిర్వహించడం చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఆయా శాఖలో పరిధిలో స్టాల్స్ ఏర్పాటుచేయాలని, వివిఐపి, ప్రోటోకాల్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఉత్సవాల కోసం బందోబస్తు జాగ్రత్తగా చేయాలని, మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గుత్తి కోట ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, గుంతకల్లు ఆర్డీవో ఆర్బిఎస్కే.శ్రీనివాస్, గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి ఎం.రవి, ఏపీఎమ్ఐపి పిడి రఘునాథరెడ్డి, చేనేత జౌళి శాఖ ఏడి వరప్రసాద్, మెప్మా పీడీ విశ్వజ్యోతి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎల్డివో విజయలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఎండోమెంట్ ఏసి మల్లికార్జున ప్రసాద్, ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అధికారి శైలేంద్ర, ఆర్.అండ్.బి ఈఈ రాజగోపాల్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, గుత్తి తహసిల్దార్ పుణ్యవతి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, ఆయా శాఖల జిల్లా, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆమనగంటి శ్రీరాములు 105వ జయంతి వేడుకలు




**మడకశిర మార్చి 10 సీమ వార్త :**తాలూకా ఏపీ ఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ ఆమనగంటి శ్రీరాములు 105వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మడకశిర ఏపీఎన్జీవో అధ్యక్షులు ఎల్ రాము , కార్యదర్శి హరినాథ్, కార్యవర్గ సభ్యులు, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున ,సెక్రటరీ ఫక్రుద్దీన్, సత్యనారాయణ చారి ,జయంతి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. శ్రీ ఆమనగంటి శ్రీరాములు ఏపీఎన్జీవో సంఘాన్ని స్థాపించి ఉద్యోగుల సాధకబాధాలు ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక సమస్యలు ఉద్యోగుల ఐక్యత గురించి ప్రతి ఉద్యోగికి తెలియజేస్తూ వారి సాధకు బదులు తెలుసుకొని ప్రతి ఒక్కరిని కలుపుకొని ఏపీఎన్జీవో సంఘాన్ని బలోపేతం చేసినారు .అదే విధంగా ఉద్యోగులకు రావాల్సిన న్యాయమైన డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వంతో కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఉద్యోగ హక్కులను కాపాడినారు

కావున మనం ఆమనగంటి శ్రీరాములు ని సంఘము సభ్యులు గాని ఉద్యోగ వర్గాలు గాని ఆయన జ్ఞాపకాలను తెలుసుకొని మనం ఆయన జయంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ ఏపీ ఎన్జీవో అధ్యక్షులు మల్లికార్జున, ఆమనగంటి శ్రీరాములు గురించి ఆయన జ్ఞాపకాలు ఉద్యమ స్ఫూర్తి సంగం బలోపేతం గురించి తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ అనిల్ కుమార్, కార్యదర్శి టి హరినాథ్, ఏపీఎన్జీవో జిల్లా జాయింట్ సెక్రెటరీ సిగబత్తుల, పెంచనర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఫక్రుద్దీన్, సత్యనారాయణ చారి, ఉమెన్ వింగ్ కన్వీనర్ కైసర్ బేగం ఏపీఎన్జీవోస్ కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరైనారు,

# శ్మశాన వాటిక లేని ప్రతి గ్రామానికి రెండు ఎకరాల భూమిని కేటాయించాలి

- ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ సాకే హరి డిమాండ్



**మడకశిర మార్చి 10 సీమ వార్త:** స్వతంత్ర భారతదేశంలో దళితులు చనిపోతే శ్మశానం కూడా కరువు.డి ఎచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం ఆర్ హనుమంతు ఆవేదన.

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా,కళ్యాణదుర్గం నుండి మార్చి5వ తేదీన ప్రారంభమై మార్చి 16 వ తేదీ వరకు అన్ని నియోజక వర్గాలను కలుపుతూ మార్చి 16న అనంతపురం కలెక్టరేట్ ముందర చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ సాకే హరి డిమాండ్ చేస్తూ నేడు మడకశిర పట్టణంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ..శ్మశాన వాటిక సాధన కోసం చేపట్టిన జీపు యాత్ర ద్వారా మడకశిర నియోజక వర్గంలో స్మశాన వాటిక లేని ప్రతి గ్రామానికి రెండు ఎకరాల చొప్పున ప్రభుత్వం భూమిని కేటాయించాలనీ డిమాండ్ చేశారు,ఎక్కడైనా కూడు, గూడు, గుడ్డలేని కరువును చూసిఉంటారు.కానీ నేడు శ్మశాన వాటిక కరువును చూడాల్సి రావడం,అంటరాని తనానికి,భానిసత్వానికి నిదర్శనం, శ్మశానం లేక పేద, మధ్యతరగతి ప్రజలు శవాలను ఇంటి ముందర పెట్టుకొని ఏడవాల్సిన పరిస్థితులు, శవాలు కుళ్ళిపోయి, దుర్వాసన వెదజల్లుతున్న హృదయ విదారక దృశ్యాలు కనిపిస్తున్నాయనీ శ్మశానం ఎంత అవసరమో మెడమీద తల ఉన్నఎవరికైనా తెలుస్తుందనీ అంతటి అవసరాన్ని గుర్తించని మనసు, మానవత్వం లేని గుడ్డిప్రభుత్వాలు. స్వాతంత్ర్యం శిద్ధించి 78 సంవత్సరములు అవుతున్నా, మనిషి చనిపోతే పూడ్చడానికి కాసింత జాగా, అక్కడికి వెళ్ళడానికి దారి కల్పించలేని, సనాతన ధర్మాన్ని వెళ్ళివేసే సనాతన వాదులు ఉన్న ఈ దేశంలో, ఇంత అవసరం ఆవశ్యకతను, పట్టించుకోకపోవడం, ప్రభుత్వాల పాలన దక్షతకు, కపట నాటకాలకు అద్దం పడుతుందన్నారు. ఇలాంటి, ప్రజల సామూహిక సమస్యలను పరిష్కరించక పోతే ప్రజా తిరుగుబాటు తప్పదంటూ, ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కుల మత ప్రాంతాలకు అతీతంగా,శ్మశాన వాటికలు, సాధనేలక్ష్యంగా సాగుతున్న యాత్రలో బాగస్వాములు కావాలని కోరుచున్నా మన్నారు పాలకులారా. చంద్రమండలంలో ఇళ్ళు కట్టుకునేంత అభివృద్ధి చెందుతున్నామని గొప్పలు చెబుతున్నారు. మీరు సంతోషంగా వెళ్ళి అక్కడే ఉండండి..? మేము పుట్టిన ఈ భూమిమీద చనిపోతే పూడ్చుకోవడానికి 6 అడుగుల శ్మశాన స్థలం చూపండి. దళిత గిరిజనులు అస్థిత్వ, ఆత్మ గౌరవం కోసం పోరాడాల, చస్తే శవాలు పూడ్చుకోవడానికి సైతం పోరాటాలు చేయడం సిగ్గుచేటు అనిపిస్తోందనీ డి ఎచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం ఆర్ హనుమంతు ఆవేదన వ్యక్తం చేశారు ఇంకెంత కాలం ఈ ఘోర అవమానాలు, బాధలు భరిస్తూ బతకాలనీ మేము బంగ్లాలు, రిసార్ట్స్, ఫామ్ హౌసులు అడగలేదు. మనిషి చనిపోతే వారి శవాలను పూడ్చు కోవడానికి శ్మశాన వాటికలు కావాలనడం నేరమా.అని ప్రశ్నించారు,పుట్టిన వాడు గిట్టక తప్పదన్నట్లుగా, శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని గట్టిగా నిలదీసి అడుగు తామన్నారు.ప్రధాన డిమాండ్ల ప్రతి గ్రామంలోనూ, శ్మశాన వాటికలకు హద్దులు ఏర్పరిచి, ఆన్లైన్లో నమోదుచేయాలి. యు ఎస్ శ్మశాన వాటికలకు కాంపౌండ్ వాల్ తో పాటు బోరు వేయించి, కనీస వసతులు కల్పించాలనీ. ఐ ఎస్ శ్మశాన వాటికలు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అంగన్వాడీలకు ఏ కష్టం వచ్చినా.

# అన్నగా నేను ఉన్నానని మరవొద్దు

- అంగన్వాడీలకు ఎం.ఎస్.రాజు హామీ
- అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి చంద్రబాబు, లోకేష్ శ్రమిస్తున్నారు
- 2నెలల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు
- మడకశిర క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీలతో సమావేశం నిర్వహించిన ఎం.ఎస్.రాజు
- అంగన్వాడీలకు స్వయంగా భోజనాలు వడ్డించిన ఎం.ఎస్.రాజ





**మడకశిర మార్చి 10 సీమ వార్త** నియోజకవర్గంలో అంగన్వాడీలకు ఏ సమస్య వచ్చినా అన్నయ్యగా నేను ఉన్నాననే విషయాన్ని మరచిపోవద్దు అని స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు హామీ ఇచ్చారు. మడకశిరలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం అంగన్వాడీలతో సమావేశాన్ని ఎం.ఎస్.రాజు నిర్వహించారు. అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.రాజు అంగన్వాడీలను ఉద్దేశించి మాట్లాడుతూ...అంగన్వాడీల సమస్యలపై కూటమి ప్రభుత్వం చాలా సానుకూలంగా ఉంది. అంగన్వాడీలను గత వైసీపీ ప్రభుత్వం తీవ్రంగా వేధించింది, వారి సమస్యలపై నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీలు చనిపోతే వారికి దహన సంస్కారాల కోసం రూ.15,000 అందించేందుకు చర్యలు తీసుకుంటుంది. పదవీ విరమణ చేసిన అనంతరం అంగన్వాడీలకు బెనిఫిట్స్ ఇచ్చేందుకు అవసరమైన మార్గదర్శకాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అంగన్వాడీల శ్రమకు తగిన ప్రతిఫలాన్ని ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. అంగన్వాడీల ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం దృష్టిపెట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబుగారు, యువనేత నారా లోకేష్ గారు అంగన్వాడీల సమస్యలను రెండు నెలల్లోపు పరిష్కరించేందుకు శ్రమిస్తున్నారు. మీకు నేను అందుబాటులో లేకపోతే....నేను పట్టించుకోవడం లేదు అనుకున్నప్పుడు ధర్నాలు, నిరసనలు చేయండి. కానీ మీకు ఏ సమస్య వచ్చినా.....నేను ఉన్నానని మరచిపోవద్దు. మీకు ఏ సమస్య ఉన్నా వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబుగారు, యువమంత్రి లోకేష్ గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని అంగన్వాడీలకు ఎం.ఎస్.రాజు భరోసా ఇచ్చారు. సమావేశం అనంతరం అంగన్వాడీలకు ఎం.ఎస్.రాజు ఆత్మీయ విందు ఏర్పాటు చేసి, స్వయంగా అంగన్వాడీలకు తానే భోజనం వడ్డించారు. వారితో కలిసి కూర్చుని భోజనం చేశారు. తమను ఈ విధంగా పిలిచి, ధైర్యం చెప్పి, భోజనం పెట్టి, తమ సమస్యలన్నీ విన్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజుకు అంగన్వాడీలు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎన్నికల హామీలు... వన్ బై వన్ మీ గుమ్మం వద్దకే..!!

-మొదటిపేజీ తరువాయి



సిలిండర్లు అందజేస్తున్నామని తెలిపారు. అలాగే సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందచేస్తున్నామని చెప్పారు."తల్లికి వందనం" పథకం ద్వారా రాష్ట్రంలోని సుమారు 67 లక్షల విద్యార్థులకు రూ.10 వేల కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. శ్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భారం తగ్గి ప్రయాణ స్వేచ్ఛ కల్పించబడిందన్నారు.ఈ సందర్భంగా గార్మెంట్స్‌లో పనిచేస్తున్న 1600 మంది మహిళలకు మహిళా దినోత్సవ కానుకగా గిఫ్ట్ బాక్స్‌లు పంపిణీ చేశారు. కరోనా వంటి క్లిష్ట సమయంలో కూడా పరిశ్రమను మూసివేయకుండా కొనసాగించిన యాజమాన్యానికి మంత్రి సవిత ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అలాగే త్వరలో గార్మెంట్స్ పరిశ్రమ నుంచి పుట్టపర్తి వరకు మహిళలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు.ప్రతి ఆడబిడ్డకు 14 సంవత్సరాల లోపు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించాలని మహిళలకు మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ డిజైన్ గార్మెంట్స్ యాజమాన్యం, గోరంట్ల మండల కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# కాటమరాయుడా... ఖాద్రి నరసింహుడా..!!

.....అంగరంగ వైభవంగా శ్రీ ఖాద్రీషుడి బ్రహ్మోత్సవం
గోవిందనామ స్మరణతో పులకించిన భక్త బృందం
లక్షలాది జానవాహిని "గోవిందా" అంటే స్వరం నింగినంటింది
ఎర్రటి ఎండను లెక్కచేయని భక్తి
మాడవీధుల్లో ఊరేగిన శ్రీ లక్ష్మీనరసింహా స్వామి
శ్రీదేవి భూదేవి సమేతుడై భక్తులకు దర్శనం
అల వైకుంఠం వీడి భక్తుల పిలుపుతో ఇలలో కొలువైన భక్త వల్లభుడు
అడుగడుగునా పొంగి పొరలిన భక్తి పారవశ్యం
వేదమంత్రాల మధ్య...మంగళ వాయిద్యాల నడుమ
రంగులరంగుల పూలతో అలంకరించిన తేరుపై ఆసీనులై స్వామి
పట్టు పీతాంబరాలు, విలువైన బంగారు ఆభరణాలతో కాంతులు విరాజిల్లిన ఖాద్రీషుడు
అడుగడుగునా మంగళ హారతులు, పూజలు
స్వామికి భక్తితో దవనం, మిరియాలు అర్పించుకున్న భక్తులు
చివరి క్షణంలో ఓ అపశృతి
రథం చక్రం కింద యువకుడు కాళ్ళు
జాకీ తో రథంపైకి లేపి కాపాడిన అధికారులు
6. మంది భక్తులకు గాయాలు












(కదిరి - సీమ వార్త):

ఎన్ని జన్మల పుణ్యమో ఈ జన్మలో ఖాద్రి నృసింహ స్వామిని మనసారా దర్శించుకున్నామని భక్తులు పరవశించారు. " గోవిందా" అని మైమరచి ఆర్ద్రత గా పిలిచారు .భక్తుల పిలుపుకు స్వామి కూడా ఆనందించారో ఏమో గాని లక్షలాది మంది భక్తులు హాజరైన కదిరి తేరు ప్రశాంతంగా జరిగింది.కాగా ఒక యువకుడు చక్రం కింద కాలు మోపడం జరిగింది.తక్షణం అప్రమత్తం అయిన అధికారులు రథం కింద జాకీ పెట్టి తేరును పైకి లేపి యువకుడిని కాపాడారు.ఈ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఆరు మంది భక్తులకు గాయాలు కావడం ఆవేదన కలిగించే అంశం.ఎలాంటి అపశృతులు లేకుండా విజయవంతంగా రథోత్సవం జరుగుతుందని అందరూ ఆశించినా అందుకు విరుద్ధంగా ఇలా జరగడం భక్తులకు ఆందోళన కలిగించింది. మంగళవారం పవిత్ర పుణ్యక్షేత్రమైన కదిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా తేరు( రథోత్సవం) కన్నుల పండువుగా,అంగరంగ వైభవంగా జరిగింది. స్వామిని కనులారా చూసి తరించేందుకు, మొక్కులు చెల్లించుకునేందుకు ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన లక్షలాదిమంది భక్తులు రథోత్సవం చూసేందుకు తరలివచ్చారు. రథోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులు సౌకర్యం కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడంతో భక్తులు ఏమాత్రం ఇబ్బంది పడకుండా కదిరి పట్టణానికి తరలివచ్చారు .దీనితో పట్టణం క్రిక్కిరిసిన జనాభాతో నిండిపోయింది .ఇసుక వేస్తే నేల రాలనంత జనం తరలివచ్చారు.భగభగ మండే ఎండ వారి భక్తి ముందు వెలవెల పోయింది.వేలాదిమంది ఆకలి దప్పులు సైతం లెక్కచేయకుండా శ్రీదేవి, భూదేవి సమేతుడై రథంపై ఆసీనులైన స్వామి దర్శనం కోసం ఎగబడ్డారు.ఉదయం పండితులు వక్కానించిన ముహూర్తం సమయానికి వేదపండితుల వేదమంత్రాలతో, మంగళవాయిద్యాలతో శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ని పల్లకిలో ఊరేగిస్తూ రథం వద్దకు తీసుకువచ్చారు.అప్పటికే రథాన్ని రంగురంగుల తో తీర్చిదిద్ది వివిధ రకాల పూలతో అలంకరించి ప్రత్యేక పూజల అనంతరం ముగ్గురు ఉత్సవ మూర్తులను రథంపై ఆశీనుల చేయగా భక్తుల గోవిందనామ స్మరణ నింగినంటింది. పట్టుపీతాంబరాలతో, ధగ ధగ లాడే బంగారు ఆభరణాలతో నారసింహుడు వైభవం తేజోమయం తొణికిసలాడింది. స్వామిని ప్రశాంతంగా ఉంచేందుకు నారికేలాలు ,తాంబూలం, నైవేద్యం సమర్పించి కర్పూర నీరాజనం తో పురోహితులు వేదమంత్రాలను ఉచ్చరించారు. సరైన ముహూర్తంలో ఆగమ శాస్త్ర నియమానుసారం స్వామి రథాన్ని అప్పటికే అమర్చిన మోకులతో భక్తులు ఉత్సాహంగా ముందుకు లాగారు. సాక్షాత్తు వైకుంఠం కదలి వస్తుందా అనే విధంగా రథం కదులుతుండగా భక్తుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. కొండంత దేవుడికి భక్తితో మూటలో మిరియాలు చిట్టి, దవనం, అరటి పళ్ళు రథంపైకి విసిరి దివ్యానుభూతిని చెందారు. ముందస్తు చర్యగా స్వామి ఆలయం చుట్టూ గల మాడవీధుల్లో వాహన రాకపోకలను పూర్తిగా నిలిపివేసి విద్యుత్ సరఫరా కూడా అధికారులు నిలిపివేశారు.స్వామి దర్శనం కోసం భక్తులు రోడ్డు పక్కన గల నివాసాలు, భవనాలు ఎక్కి ఎదురుచూస్తుంటారు. ఈరోజు సైతం రథానికి నాలుగు వైపులా నిలబడి వేలాది మంది భక్తులు స్వామి దర్శనం చేసుకున్నారు.ఎన్నో వేలమంది ఎత్తైన ప్రదేశంలో నిలబడి స్వామిని దగ్గర నుండి దర్శించుకున్న అనుభూతిని చెందారు. " శ్రీ లక్ష్మి నరసింహ నమో నమః.." నీ రూపమధురం..నీ నామం మధురం..నీ సన్నిధి మధురాతి మధురం...గోవిందా మమ్ముల అనుగ్రహించు...పాపాలు తొలగించు...సద్గతి ప్రసాదించు" అని మనసారా స్వామిని మొక్కుకున్నారు. స్వామిని ఇంటి ఇల వేల్పుగా..కోరుకున్న వారికి కొంగుబంగారంగా, కష్టాలు తొలగించే ఆపద్బాంధవుడిగా, భక్త వత్సలుడిగా ,ఆపద మొక్కుల వాడిగా, దీన బాంధవుడిగా భావించే కోట్లాదిమంది భక్తులు ఈ దివ్యమంగళ మూర్తిని చూసేందుకు ఎగబడ్డారు.ఎన్నిసార్లు చూసినా తనివి తీరని సుందరాకారుడు, నీల మేఘశ్యాముడు కావడంతో



దర్శనం చేసుకున్న వారే మరీ మరీ స్వామి మంగళ రూపాన్ని చూసేందుకు వడివడిగా అడుగులు వేస్తూ రథం వైపు కదిలారు. భక్తితో పరబడించారు.భక్తితో మునిగితేలారు. అదో ఆధ్యాత్మిక వైభోగం.. అదో ఆనందమయ సందర్భం..కవులకు కూడా వర్ణించడం సాధ్యం కాని దేవుని సన్నిధానం..గోవిందా..గోవిందా అంటూ గుండెలనిండా ప్రేమతో కొందరు ఆ దేవదేవుడైన నరసింహుని భక్తితో పిలిచిన పిలుపు ఓ ఆరాధన..గుండెల్లో దాచుకున్న భక్తి మూలం..కాగా ఇంత పెద్ద రథోత్సవంలో ఎక్కడ ఎలాంటి అపశృతులు చోటు చేసుకుండా పోలీసులు తీసుకున్న చర్యలు అభినందనీయం. కాగా భక్తులకు గొంతు ఎండిపోకుండా కొందరు ఉదారంగా బెల్లం పానకం,మజ్జిగ.,కొందరు అల్పాహారం అందచేయడం నిజంగా అభినందనీయం. మరో ఏడాది సరిగ్గా ఇలాంటి పవిత్రమైన పర్వదినం కోసం ఎదురుచూస్తూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి " సీమ వార్త బృందం ప్రణామాలు అర్పిస్తోంది.జై శ్రీ లక్ష్మీనరసింహ..జయహే గోవింద ..





## ఛీ..ఛీ..సిగ్గు..సిగ్గు..!!

-మొదటిపేజీ తరువాయి

ఆధ్యాత్మిక కార్యక్రమం ఒక్కసారిగా రాజకీయ వేడి పులుముకుంది. కలగూరగంప కూటమి పార్టీల మధ్య ఉన్న విభేదాలు బహిర్గతమయ్యాయి.
కదిరి నియోజకవర్గంలో ప్రస్తుతం అధికార టిడిపి ఎమ్మెల్యేగా కందికుంట వెంకట ప్రసాద్ కొనసాగుతున్నారు. మరోవైపు ఈ ప్రాంతానికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఉన్నారు. ఎన్నికల సమయంలో నుంచే ఈ ఇద్దరి మధ్య సమన్వయం సరిగా లేదనే ప్రచారం రాజకీయ వర్గాల్లో వినిపిస్తూ వచ్చింది. ఇప్పటివరకు నివురుగప్పిన నిప్పులా ఉన్న ఈ విభేదాలు భగ్గుమన్నాయి. ఈసారి రథోత్సవం సందర్భంగా బహిరంగం అయ్యాయి.ప్రోటోకాల్ ప్రకారం

**రథంపైకి ఎక్కే అంశంపై వివాదం చోటుచేసుకుంది.**

గత కొన్నేళ్లుగా విష్ణువర్ధన్ రెడ్డి రథంపైకి ఎక్కి భక్తులకు సూచనలు ఇస్తూ కార్యక్రమ నిర్వహణలో పాల్గొనడం కొనసాగుతోంది. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే పార్థసారథి కూడా రథంపై నుంచే "గోవింద... గోవింద..." నినాదాలతో భక్తులను ఉత్సాహపరుస్తూ రథం కదలికలు సజావుగా సాగేందుకు సమన్వయం చేసేవారు.
అయితే ఈసారి రథంపైకి ఎవరెవరు ఎక్కాలనే అంశంపై ముందుగానే నిర్ణయం తీసుకుని అమలు చేయడం వివాదానికి దారితీసింది. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, ఆయన కుమారుడు వంశీకి మాత్రమే రథంపైకి అనుమతి ఇవ్వడం జరిగిందని సమాచారం.

**విష్ణువర్ధన్ రెడ్డి హౌస్ అరెస్టు...**

రథంపైకి వెళ్లేందుకు ప్రయత్నించిన విష్ణువర్ధన్ రెడ్డిపై అధికార టిడిపి.వర్గాల నుండి అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి.ఆయనను అడ్డుకునే ప్రయత్నం జరిగింది . ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడకుండా పోలీసులు అప్రమత్తం అయ్యారు.విష్ణువర్ధన్ రెడ్డిని ముందస్తుగా హౌస్ అరెస్టు చేసినట్లు సమాచారం. దీంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ ఘటనపై విష్ణువర్ధన్ రెడ్డి తీవ్రంగా స్పందిస్తూ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తీరుపై విమర్శలు గుప్పించారు. దేవుని కార్యక్రమంలో రాజకీయాలు చేయడం సరికాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి పార్టీల మధ్య సమన్వయం లేకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందనే చర్చ రాజకీయ వర్గాల్లో ప్రారంభమైంది.

**బీజేపీలో అంతర్గత విభేదాల చర్చ...**

ఇదిలా ఉండగా ఈ వివాదం కేవలం కూటమి పార్టీల మధ్య మాత్రమే కాకుండా స్థానికంగా బీజేపీ నాయకత్వంలో ఉన్న అంతర్గత విభేదాలను కూడా బయటపెట్టిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. విష్ణువర్ధన్ రెడ్డిని రథం వద్దకు రానివ్వకుండా నిరోధించే పరిస్థితి ఏర్పడినప్పుడు, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి సమన్వయం చేసి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయాల్సిన బాధ్యత ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. బీజేపీ నాయకులను రథం వద్దకు రానివ్వకుండా అడ్డుకున్న సందర్భంలో, సమిష్టిగా నిరసన వ్యక్తం చేసి కూటమి పెద్దల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని కూడా రాజకీయ వర్గాలు సూచిస్తున్నాయి.ఇక బీజేపీలోని ఒక వర్గం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొనకపోవడం కూడా రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. విష్ణువర్ధన్ రెడ్డిని రథం వద్దకు రానివ్వకపోవడం వల్ల ఆయనకు కొంత సానుభూతి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని అంటున్నారు. దీనిని రాజకీయంగా తనకు అనుకూలంగా మలుచుకునే అవకాశమూ ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**భక్తి మధ్య రాజకీయాలు....**

ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి ఉత్సాహంతో జరిగిన కదిరి బ్రహ్మరథోత్సవం ఈసారి రాజకీయ విభేదాలకు వేదికగా మారడం పట్ల ప్రజలు అసహ్యం వ్యక్తం చేస్తున్నారు. కూటమి పార్టీల మధ్య ఉన్న అంతర్గత విభేదాలు, స్థానిక రాజకీయ సమీకరణాలు ఈ ఘటనతో మరింత స్పష్టంగా బయటపడినట్లు కనిపిస్తోందనీ పరిశీలకులు వ్యాఖ్యానించారు.

## ఏప్రిల్ 10 వ తేదీ లోపల హాస్టల్‌లు, స్కూల్స్, కళాశాలలో అవసరమైన వసతుల కోసం ప్రతిపాదనలు

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి** : సంగారెడ్డి నియోజకవర్గం లోని ప్రభుత్వ గర్ల్స్ ,బాయ్స్ హాస్టళ్లు, హై స్కూల్ లు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీల లో బాత్ రూమ్ లు, అదనపు గదులు, స్వంత భవనాలు, మంచి నీటి వసతుల కల్పన కోసం కలెక్టర్ ప్రావీణ్య, నిర్మల, జగ్గారెడ్డి రివ్యూ సమావేశం నిర్వహించారు, ఏప్రిల్ 10 వ తేదీ లోపల హాస్టల్ లు, స్కూల్స్, కళాశాలలో అవసరమైన వసతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో వసతుల కల్పన కోసం 60 శాతం పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో పాటు 40 శాతం నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తీసుకువస్తామని జగ్గారెడ్డి, నిర్మల తెలిపారు. కలెక్టర్ రివ్యూ సమావేశం లో పాల్గొన్న సిపిఒ, బిసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారులు, అన్ని జూనియర్ , డిగ్రీ కలశాల ప్రిన్సిపల్స్ . కూన సంతోష్, మున్సిపల్ చైర్మన్ వనిత, వైస్ చైర్మన్ షఫీ, సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లె సత్యనారాయణ, వైస్ చైర్మన్ చిరు, నియోజకవర్గ ఇంచార్జి ఆంజనేయులు, సిడిసి చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిద్రు ప్పా రఘు గౌడ్, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహ రెడ్డి, పార్టీ అధ్యక్షు లు జార్జ్, సిద్దన్న, బుచ్చి రాములు, మోతి, కంది సర్పంచ్ శ్రీరామ్ లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రక్త దానం మహాదానం.. తోటి వారికి ప్రాణదానం

**వికారాబాద్** :మహిళా దినోత్సవ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరం లో వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి 117 వ సారి స్వచ్ఛంద రక్తదానం చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ రక్త దానం మహాదానమని తోటి వారికి ప్రాణదానం అన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి తోటి ప్రాణాలు కాపాడాలని పిలుపు నిచ్చారు. మహిళా దినోత్సవ సందర్భంగా నేడు మహిళా దినోత్సవ సందర్భంగా 117 వ సారి రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి రక్తదాన చేయడం అభినందనీయమన్నారు. అనంతరం సాయి చౌదరి కలెక్టర్ దీపక్ తివారి నుండి రక్తదాన ప్రశంసా పత్రం అందుకున్నారు.

## గ్రామ కాంగ్రెస్ జెండానే ఎగరాలి. కలిసికట్టుగా పనిచేద్దాం.

**వనపర్తి** :మొదటి వరసలో నిలబెడదాం.గ్రామ అధ్యక్షుడి, బూత్ కన్వీనర్ పాత్ర కీలకంగా ఉంటుంది ఖిల్లా ఘణపురం, పెద్దమందడి మండలాల మండల కమిటీ ఎన్నిక కార్యక్రమంల.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శివసేన రెడ్డి . కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన సంస్థ గతంగా బలోపేతం అవ్వాలని, ఇందులో గ్రామ అధ్యక్షులతోపాటు బూత్ కన్వీనర్ల పాత్ర చాలా ప్రధానంగా ఉంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా ఘణపురం, పెద్దమందడి మండలాల్లో ఏర్పాటుచేసిన మండల కమిటీ ఎన్నిక